తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460

https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

18 మార్చి 2026

సంపుటి 03

సంచిక 160

పేజీలు 8

వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com




- పెరుగుతున్న మొబైల్ అడిక్షన్‌పై ఆందోళన
- కంటి చూపుపై తీవ్ర ప్రభావం
- మానసిక వికాసానికి ఆటంకం
- తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**డెస్క్, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి):** నేటి ఆధునిక కాలంలో స్మార్ట్‌ఫోన్ అనేది మనిషి జీవితంలో విడదీయలేని భాగమైపోయింది. అయితే, ఈ సాంకేతిక పరిజ్ఞానం చిన్నారుల పాలిట శాపంగా మారుతోందని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. పూర్వం పిల్లలు సాయంత్రం వేళల్లో మైదానాల్లో ఆడుకునేవారు, కానీ ఇప్పుడు చేతిలో మొబైల్ ఉంటే లోకాన్నే మర్చిపోతున్నారు. అన్నం పెట్టాలన్నా, ఏడుపు ఆపాలన్నా తల్లిదండ్రులు సులువుగా పిల్లల చేతికి ఫోన్ ఇస్తున్నారు. ఈ అలవాటు క్రమంగా 'మొబైల్ అడిక్షన్'గా మారి వారి భవిష్యత్తును ప్రమాదంలోకి

మిగతా 2వ పేజిలో..

# పార్లమెంట్ గౌరవం కాపాడాలి




- ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు సహజం
- నియమాలు, మర్యాదలు పాటిస్తూ చర్చలు జరగాలి
- స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం ఓటమి నేపథ్యంలో ప్రధాని సందేశం

**న్యూఢిల్లీ, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి):** పార్లమెంట్ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి హృదయంగా భావించబడుతుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రజల తరఫున ఎన్నుకోబడిన ప్రతినిధులు దేశానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించే వేదికగా పార్లమెంట్ పనిచేస్తుందని ఆయన అన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు పంపిన లేఖలో పార్లమెంట్ చర్చల ప్రాముఖ్యతను ప్రధాని వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అభిప్రాయ భేదాలు సహజమని, కానీ అవి పార్లమెంట్ నియమ నిబంధనలు మరియు మర్యాదల పరిధిలోనే వ్యక్తం కావాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో వివిధ రాజకీయ పార్టీలకు వేర్వేరు అభిప్రాయాలు ఉండటం సహజమని ప్రధాని తెలిపారు. ప్రజల సమస్యలు, విధానాలపై సభ్యులు తమ అభిప్రాయాలను గట్టిగా వ్యక్తపరచడం కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగమని ఆయన పేర్కొన్నారు. అయితే ఆ అభిప్రాయాలను వ్యక్తపరచే విధానం పార్లమెంట్ గౌరవాన్ని దెబ్బతీయకుండా ఉండాలని ఆయన అన్నారు. క్రమశిక్షణ, నియమాలు, పరస్పర గౌరవం పాటించడం ద్వారా మాత్రమే ప్రజాస్వామ్య

మిగతా 2వ పేజిలో..


## స్కూల్‌లో టవల్ డ్యాన్స్.. నోటీసులు జారీ

- కోల్‌కతా పాఠశాల కార్యక్రమంపై వివాదం
- వీడియో వైరల్ కావడంతో విమర్శలు
- మానవ హక్కుల సంఘం విచారణకు ఆదేశాలు



**ల్‌కతా, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి):** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఒక పాఠశాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం వివాదానికి దారి తీసింది. కార్యక్రమంలో ఇద్దరు బాలికలు టవల్ కట్టుకుని నృత్యం చేసిన వీడియో ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. బాలీవుడ్ చిత్రంలోని ఒక ప్రముఖ గీతంపై వారు ఈ నృత్యం చేసినట్లు తెలుస్తోంది. సినిమాలో నటి కాజోల్ టవల్ కట్టుకుని అదే పాటపై నృత్యం చేసిన దృశ్యాన్ని అనుకరించినట్లుగా విద్యార్థినులు ప్రదర్శన ఇచ్చినట్లు సమాచారం. ఈ వీడియో బయటకు రావడంతో సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. పాఠశాలలో ఇలాంటి నృత్యాలకు అనుమతి ఇవ్వడం సరైనది కాదని కొందరు విమర్శలు వ్యక్తం చేశారు. చిన్నారులతో ఇలాంటి ప్రదర్శనలు చేయించడం

మిగతా 2వ పేజిలో..





## యూట్యూబర్ వైష్ణవి దారుణ హత్య

- భార్యపై కత్తితో దాడి చేసిన భర్త
- గర్భిణి మహిళ మృతి స్థానికంగా కలకలం
- నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యుల డిమాండ్

**జగిత్యాల, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి):** జగిత్యాల జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. యూట్యూబర్ వైష్ణవిని ఆమె భర్త హరిబాబు కత్తితో దాడి చేసి హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో జరిగింది. గర్భిణి అయిన మహిళపై ఈ విధంగా దాడి జరగడం గ్రామస్థులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది.పోలీసుల వివరాల ప్రకారం రెండు సంవత్సరాల క్రితం వైష్ణవి చిత్తారి హరిబాబును ప్రేమ వివాహం చేసుకుంది. వివాహం తర్వాత కొంతకాలంగా దంపతుల మధ్య విభేదాలు కొనసాగుతున్నట్లు సమాచారం. మంగళవారం రాత్రి కూడా ఇద్దరి మధ్య చిన్నపాటి గొడవ జరిగిందని తెలిసింది. ఆ గొడవ

మిగతా 2వ పేజిలో..

## దత్తత తీసుకున్న మహిళలకు ప్రసూతి సెలవులు



- చిన్నారి వయసుపై పరిమితి సరికాదన్న సుప్రీంకోర్టు
- రాజ్యాంగ విరుద్ధమని చట్టంలోని నిబంధనపై వ్యాఖ్య
- దత్తత తీసుకున్న తేదీ నుంచి 12 వారాల సెలవులు

**న్యూఢిల్లీ, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి):** చిన్నారులను దత్తత తీసుకునే మహిళలకు ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. దత్తత తీసుకున్న బిడ్డ వయసు మూడు నెలల కంటే తక్కువగా ఉండాలి అనే నిబంధన సరైనది కాదని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ నిబంధనకు అనుమతించే సామాజిక భద్రత నియమావళి--2020లోని ఒక నిబంధన రాజ్యాంగానికి విరుద్ధమని పేర్కొంది. దత్తత తీసుకున్న చిన్నారి వయసుతో సంబంధం లేకుండా మహిళలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దత్తత తీసుకున్న తేదీ నుంచి 12 వారాల పాటు ప్రసూతి సెలవులు తీసుకునే హక్కు మహిళలకు ఉంటుందని న్యాయస్థానం తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా దత్తత తీసుకునే మహిళల హక్కులకు రక్షణ లభిస్తుందని నిపుణులు

మిగతా 2వ పేజిలో..



## లోక్ భవన్‌లో ఉగాది ముందస్తు వేడుకలు

- పంచాంగ పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహం
- తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్

**హైదరాబాద్, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి):** తెలంగాణలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని లోక్ భవన్‌లో ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, రాష్ట్ర ప్రథమ మహిళ జానకి శుక్లా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన గవర్నర్, కొత్త సంవత్సరంలో అందరికీ ఆనందం, శ్రేయస్సు కలగాలని

మిగతా 2వ పేజిలో..

# మూసీ పునరుజ్జీవనానికి భగీరథ ప్రయత్నం

- గోదావరి జలాలతో మూసీకి పునర్జన్మ కల్పించాలన్న లక్ష్యం
- బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోందని ఆరోపణ
- ఉప్పల్, ఎల్బీనగర్ అభివృద్ధికి భారీ నిధులు

**హైదరాబాద్, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి):** మూసీ నదిని పునరుజ్జీవింపజేసేందుకు గోదావరి జలాలను తీసుకువచ్చే కార్యక్రమంపై ప్రభుత్వం కృషి చేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ నదికి కొత్త జీవం ఇవ్వడానికి భగీరథ ప్రయత్నం చేస్తున్న సమయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు విష ప్రచారం చేస్తున్నారని వారు విమర్శించారు. ఉప్పల్ భగాయత్ ప్రాంతంలో మల్కాజిగిరి కార్పొరేషన్ కార్యాలయానికి పది ఎకరాల స్థలాన్ని కేటాయించడం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ, గత పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పాలనలో ప్రజా నిధులు సరైన విధంగా వినియోగం కాలేదని విమర్శించారు. జీహెచ్ఎంసీ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం ద్వారా అవినీతి జరిగిందని ఆయన ఆరోపించారు. అభివృద్ధి పనులకు కంటే దోపిడీకే ప్రాధాన్యత ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని ఆయన తెలిపారు. రెండేళ్లలోనే ఉప్పల్ మరియు ఎల్బీనగర్ నియోజకవర్గాల అభివృద్ధికి ఐదు వందల కోట్లకు పైగా నిధులు కేటాయించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. రహదారులు, మౌలిక వసతులు, ప్రజా సేవా సంస్థల అభివృద్ధి కోసం ఈ నిధులు వినియోగిస్తున్నామని చెప్పారు. మూసీ నది పునరుద్ధరణ కార్యక్రమం నగర అభివృద్ధికి కీలకమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గోదావరి జలాలను మూసీకి తీసుకురావడం ద్వారా నది పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు నగరానికి కొత్త అందం చేకూరుతుందని తెలిపారు. నగర ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఉప్పల్ ఇన్‌చార్జులు తోటకూర వజ్రేష్ యాదవ్, మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, బొంతు శ్రీదేవి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్

## పార్లమెంట్ గౌరవం కాపాడాలి

➢ మొదటి పేజీ తరువాయి

వ్యవస్థ బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

పార్లమెంట్ సమావేశాలను అడ్డుకోవడం లేదా చర్చలను నిలిపివేయడం ప్రజాస్వామ్యానికి అనుకూలం కాదని ప్రధాని స్పష్టం చేశారు. కొంతమంది వ్యక్తిగత లేదా రాజకీయ ప్రయోజనాల కోసం పార్లమెంట్ కార్యకలాపాలను దారి మళ్లించే ప్రయత్నాలు చేయడం దేశ ప్రయోజనాలకు హానికరమని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ అనేది దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు ప్రతిబింబించే వేదికగా ఉండాలని, అందువల్ల సభ్యులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. పార్లమెంట్‌లో చర్చలు ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలవాలని ప్రధాని పేర్కొన్నారు. విధానాలపై వాదోపవాదాలు జరగడం ద్వారా దేశానికి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకునే అవకాశం పెరుగుతుందని ఆయన తెలిపారు. సభ్యులు పరస్పర గౌరవంతో చర్చలు కొనసాగిస్తే ప్రజల విశ్వాసం కూడా పార్లమెంట్‌పై మరింత బలపడుతుందని ఆయన అన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై తీసుకువచ్చిన అవిశ్వాస తీర్మానం ఓటమి పాలైన నేపథ్యంలో ప్రధాని ఆయనకు అభినందనలు తెలిపారు. సభను సమర్థవంతంగా నిర్వహించడంలో స్పీకర్ తీసుకుంటున్న చర్యలు పార్లమెంట్ గౌరవాన్ని కాపాడుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. సభలో క్రమశిక్షణను పాటింపజేయడంలో స్పీకర్ పాత్ర అత్యంత ముఖ్యమని కూడా ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ వ్యవస్థ దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని అన్నారు. ప్రజల తరఫున ఎన్నుకోబడిన ప్రతినిధులు చర్చలు, నిర్ణయాల ద్వారా దేశ భవిష్యత్తును నిర్మించే బాధ్యత వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అందువల్ల పార్లమెంట్ కార్యకలాపాలు సజావుగా సాగేందుకు ప్రతి సభ్యుడు నియమాలు పాటిస్తూ, దేశ ప్రయోజనాలను ముందుంచి వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## యూట్యూబర్ వైష్ణవి దారుణ హత్య

➢ మొదటి పేజీ తరువాయి

క్రమంగా తీవ్రంగా మారడంతో హరిబాబు ఆగ్రహంతో కత్తి తీసుకుని వైష్ణవిపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే వైష్ణవి మృతి చెందింది. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

వైష్ణవి గర్భిణి కావడం ఈ ఘటనను మరింత విషాదకరంగా మార్చింది. తమ కూతురిని అన్యాయంగా హత్య చేసిన నిందితుడికి కఠిన శిక్ష విధించాలని వైష్ణవి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. నిందితుడిని ఉరిశిక్ష విధించాలని వారు కోరుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. వైష్ణవి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## స్కూల్‌లో టవల్ డ్యాన్స్.. నోటీసులు జారీ

➢ మొదటి పేజీ తరువాయి

విద్యాసంస్థలకు తగదని పలువురు అభిప్రాయపడ్డారు. మరోవైపు కొందరు ఇది సాధారణ సాంస్కృతిక కార్యక్రమం మాత్రమేనని కూడా పేర్కొన్నారు.

ఈ ఘటనపై భారత మానవ హక్కుల సంఘం స్పందించింది. పాఠశాలలో ఇలాంటి నృత్యాలకు అనుమతి ఇవ్వడం యాజమాన్య నిర్వహణలో లోపాన్ని సూచిస్తోందని ఒక ఫిర్యాదుదారుడు పేర్కొనడంతో సంఘం నోటీసులు జారీ చేసింది. ఇలాంటి ప్రదర్శనలు చిన్నారుల ప్రవర్తనపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే మైనర్ బాలికలను అనుచితంగా చూపించే ప్రదర్శనలు జరగకుండా విద్యాసంస్థలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కూడా కోరారు ఈ విషయంపై వివరణ ఇవ్వాలని పాఠశాల యాజమాన్యంతో పాటు రాష్ట్ర విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి, నగర పోలీసు కమిషనర్, జిల్లా కలెక్టర్‌లకు కూడా నోటీసులు జారీ చేశారు. అందిన ఫిర్యాదులోని అంశాలను పరిశీలించి రెండు వారాల్లోగా తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని మానవ హక్కుల సంఘం ఆదేశించింది.

## దత్తత తీసుకున్న మహిళలకు ప్రసూతి సెలవులు



అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధన ప్రకారం మూడు నెలల లోపు వయస్సు ఉన్న శిశువును దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే ప్రసూతి సెలవులు ఇవ్వాలని పేర్కొన్నారు. అయితే ఇది సమానత్వ సూత్రాలకు విరుద్ధమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దత్తత తీసుకున్న చిన్నారి సంరక్షణకు తల్లి సమయం అవసరమని, అందుకే వయసుతో సంబంధం లేకుండా ఈ సౌకర్యం ఇవ్వాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ తీర్పుతో దత్తత తీసుకునే మహిళలకు మరింత న్యాయం జరిగిందని నిపుణులు పేర్కొంటున్నారు. చిన్నారుల సంరక్షణ, పెంపకానికి తల్లికి సమయం ఇవ్వడం ఎంతో ముఖ్యమని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీంతో భవిష్యత్తులో దత్తత తీసుకునే మహిళలకు ప్రసూతి సెలవుల విషయంలో స్పష్టత ఏర్పడనుందని భావిస్తున్నారు.

# స్మార్ట్ ఫోన్ సెగ

నెడుతోంది. చిన్న వయసులోనే గంటల తరబడి డిజిటల్ స్క్రీన్లకు అతుక్కుపోవడం వల్ల పిల్లల శారీరక శ్రమ తగ్గిపోయి, వారు అనేక ఆరోగ్య సమస్యల బారిన పడుతున్నారు. మొబైల్ ఫోన్ల వల్ల పిల్లల్లో ప్రధానంగా కనిపిస్తున్న సమస్య కంటి చూపు మందగించడం. స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ల నుంచి వెలువడే 'బ్లూ లైట్' నేరుగా కంటి రెటినాపై ప్రభావం చూపుతుంది. దీనివల్ల చిన్న వయసులోనే కళ్లు పొడిబారడం, మంటలు రావడం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది ఐదేళ్ల లోపు పిల్లలు కూడా అధిక పవర్ ఉన్న అద్దాలు వాడుతుండటం గమనార్హం. గంటల తరబడి రెప్ప వేయకుండా స్క్రీన్‌ను చూడటం వల్ల 'డిజిటల్ ఐ స్ట్రెయిన్' సమస్య తలెత్తుతోంది. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో శాశ్వత దృష్టి లోపాలు వచ్చే ప్రమాదం ఉందని నేత్ర వైద్య నిపుణులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.

కేవలం శారీరక ఆరోగ్యమే కాకుండా, మొబైల్ అడిక్షన్ వల్ల చిన్నారుల మానసిక స్థితి కూడా దెబ్బతింటోంది. ఫోన్లలో చూసే కార్టూన్లు, హింసాత్మక గేమ్‌ల వల్ల పిల్లల్లో దూకుడు స్వభావం పెరుగుతోంది. ఫోన్ లాక్కుంటే మొండికేయడం, అరవడం, వస్తువులు విసిరేయడం వంటి ప్రవర్తనా లోపాలు తలెత్తుతున్నాయి. వర్చువల్ ప్రపంచంలోనే బతకడం వల్ల వారికి నిజ జీవితంలోని మనుషులతో సంబంధాలు, భావోద్వేగాలు అర్థం కావడం లేదు. దీనివల్ల సామాజిక స్పృహ తగ్గిపోయి, ఒంటరితనానికి లోనవుతున్నారు. తోటి పిల్లలతో కలిసి ఆడుకోవడం తగ్గడం వల్ల వారిలో కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా దెబ్బతింటున్నాయని మానసిక విశ్లేషకులు చెబుతున్నారు. మొబైల్ వాడకం వల్ల పిల్లల నిద్రపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. పడుకునే ముందు ఫోన్ చూడటం వల్ల మెదడులోని మెలటోనిన్ అనే హార్మోన్ ఉత్పత్తి తగ్గిపోయి నిద్రలేమి సమస్యలు వస్తున్నాయి. సరైన నిద్ర లేకపోవడం వల్ల మరుసటి రోజు స్కూల్లో చదువుపై ఏకాగ్రత దెబ్బతింటోంది. జ్ఞాపకశక్తి తగ్గడం, చిన్న విషయాలకే చిరాకు పడటం వంటివి నిద్రలేమి లక్షణాలు. అంతేకాకుండా, ఫోన్ చూస్తూ ఆహారం తీసుకోవడం వల్ల వారికి ఎంత తింటున్నామనే స్పృహ ఉండదు, దీనివల్ల చిన్న వయసులోనే ఊబకాయం వంటి సమస్యలు దరి చేరుతున్నాయి. శారీరక కదలికలు లేకపోవడం వల్ల జీర్ణక్రియ కూడా మందగిస్తోంది.

ఈ క్లిష్ట పరిస్థితుల్లో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. పిల్లలకు నీతులు చెప్పడం కంటే, ముందుగా తల్లిదండ్రులు తమ మొబైల్ వాడకాన్ని తగ్గించుకోవాలి. పిల్లల ముందు గంటల తరబడి ఫోన్ వాడుతూ, వారిని వద్దని చెబితే వారు వినే అవకాశం ఉండదు. ఇంట్లో ఉన్నప్పుడు పిల్లలతో గడపడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. వారితో కలిసి కథలు చెప్పడం, ఇండోర్ గేమ్స్ ఆడటం వంటివి చేయడం వల్ల వారి దృష్టి మొబైల్ నుంచి మళ్లుతుంది. పిల్లలకు ఫోన్ ఇచ్చేటప్పుడు 'స్క్రీన్ టైమ్' నిబంధనను కఠినంగా అమలు చేయాలి. రోజుకు గంట కంటే ఎక్కువ సమయం డిజిటల్ పరికరాలకు కేటాయించకుండా పర్యవేక్షించాల్సి ఉంటుంది. పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు వారిని శారీరక క్రీడల వైపు ప్రోత్సహించాలి. సాయంత్రం వేళల్లో పార్కులకు తీసుకెళ్లడం, సైక్లింగ్ చేయడం, ఈత నేర్పించడం వంటివి వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే పెయింటింగ్, మ్యూజిక్ లేదా ఏదైనా కొత్త భాష నేర్చుకోవడం వంటి హాబీలను అలవాటు చేయాలి. మొబైల్ ఫోన్‌ను కేవలం అవసరానికి మాత్రమే వాడే వస్తువుగా వారికి అర్థమయ్యేలా చెప్పాలి. భోజనం చేసేటప్పుడు మరియు పడుకునే ఒక గంట ముందు ఇంట్లో ఎవరూ మొబైల్స్ వాడకూడదని 'డిజిటల్ ఫ్రీ జోన్' నియమాన్ని పెట్టుకోవడం మంచి ఫలితాలను ఇస్తుంది.

స్మార్ట్‌ఫోన్లలో పిల్లలు ఏ విధమైన కంటెంట్ చూస్తున్నారో నిరంతరం గమనిస్తూ ఉండాలి. ఇంటర్నెట్‌లో లభించే అశ్లీల లేదా హింసాత్మక సమాచారం వారి లేత మనస్సులపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. 'పేరెంటల్ కంట్రోల్' యాప్స్ వాడటం ద్వారా వారు చూసే వీడియోలపై నిఘా ఉంచవచ్చు. విద్యాసంబంధమైన మరియు జ్ఞానాన్ని పెంచే యాప్స్‌ను మాత్రమే పరిమితంగా వాడేలా చూడాలి. సాంకేతికతను నేర్చుకోవడం అవసరమే కానీ, అది వారి బాల్యాన్ని మింగేయకుండా జాగ్రత్త పడాలి. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ, వారి సమస్యలను వినడం ద్వారా వారు మొబైల్ ప్రపంచం నుంచి బయటకు వచ్చేలా చేయవచ్చు. ముగింపుగా, చిన్నారుల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. మొబైల్ అడిక్షన్ అనేది ఒక నెమ్మదిగా వ్యాపించే వ్యాధి లాంటిది. దీనిని ప్రారంభ దశలోనే గుర్తించి నివారించకపోతే, భవిష్యత్తులో ఒక అనారోగ్యకరమైన సమాజం తయారయ్యే ప్రమాదం ఉంది. సాంకేతికతను వరంగా మార్చుకోవాలి కానీ, ప్రాణ సంకటంగా మార్చుకోకూడదు. నేటి నుంచే మీ పిల్లలతో నాణ్యమైన సమయాన్ని గడపడం ప్రారంభించండి. మొబైల్ ఫోన్ స్థానంలో పుస్తకాన్ని లేదా ఆటబొమ్మను ఇచ్చి వారి ముఖంలో చిరునవ్వులు చూడండి. పర్యావరణం, మానవ సంబంధాల పట్ల వారికి అవగాహన కల్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ప్రతి తల్లిదండ్రుల బాధ్యత.

## లోక్ భవన్‌లో ఉగాది ముందస్తు వేడుకలు



ఆకాంక్షించారు. ఉగాది పండుగ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని గవర్నర్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలను ఈ పండుగ ఒకే తాటిపైకి తీసుకువస్తుందని ఆయన అన్నారు. కొత్త సంవత్సరాన్ని ప్రతి ఒక్కరూ నూతన ఆశయాలతో స్వాగతించాలని సూచించారు.

ఈ సందర్భంగా గవర్నర్ తన ప్రసంగంలో కృషి, అంకితభావం, నిబద్ధతతో ముందుకు సాగాలని ప్రజలను ప్రోత్సహించారు. సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ నిస్వార్థ సేవా భావంతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంచి కార్యాలు, సత్కార్యాలు సమాజానికి మేలుచేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ పండితుడు శంకరమంచి శివశాయి శ్రీనివాస్ పంచాంగ పఠనం చేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బెంగళూరుకు చెందిన కళాకారులు ప్రదర్శించిన నృత్య, సంగీత కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సమాచార సాంకేతిక శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీ వ్యవహారాల మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ పాల్గొన్నారు. పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు, సైన్యాధికారులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణరావు, రాష్ట్ర పోలీసు శాఖాధిపతి బి. శివధర్ రెడ్డి, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్ తదితర ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు.

## పార్సీగుట్టలో చికెన్ షాపుపై దాడులు

- **టాస్క్ ఫోర్స్, జీహెచ్ఎంసీ సంయుక్త తనిఖీలు**
- **800 కిలోల నిల్వ చికెన్ స్వాధీనం**
- **లైసెన్స్ గడువు ముగిసినా వ్యాపారం**



**హైదరాబాద్, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి):** నగరంలోని పార్సీగుట్ట ప్రాంతంలో ఉన్న ఒక చికెన్ దుకాణంపై సికింద్రాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఏవన్ ఫ్రెష్ చికెన్ అనే పేరుతో నడుస్తున్న ఈ దుకాణంలో చాలా రోజులుగా నిల్వ ఉంచిన చికెన్ విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల సమయంలో సుమారు 800 కిలోల చికెన్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ చికెన్‌ను నగరంలోని పలు వైన్స్ షాపులు, బార్లు, రెస్టారెంట్లకు సరఫరా చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. నిల్వ ఉంచిన చికెన్ ఆరోగ్యానికి హానికరంగా ఉండే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.



దుకాణానికి సంబంధించిన లైసెన్స్ గత జనవరి నెలలోనే గడువు ముగిసినట్లు కూడా తనిఖీల్లో బయటపడింది. అయినప్పటికీ యాజమాన్యం అనుమతి లేకుండా వ్యాపారం కొనసాగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో సంబంధిత నిబంధనలు ఉల్లంఘించినందుకు కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో షాపు నిర్వాహకుడు షకిల్‌తో పాటు మరికొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగరంలో ఆహార భద్రతకు భంగం కలిగించే వ్యాపారాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

## యాదవులకు విద్య వైద్యం సదుపాయాలు కల్పించాలి

• బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 17,(తరంగాలు ):** ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ వీఫ్ బీర్ల ఐలయ్యని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ నేటి నుండి జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో యాదవ కులస్తుల సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరారు. యాదవులకు విద్య, వైద్యం సదుపాయాలు మరియు గొర్రెల, మేకల పెంపకం దారులకు జీవనోపాధి కల్పించాలని కోరారు. అదేవిదంగా యాదవులకు ప్రభుత్వం నుండి సబ్సిడీ స్కీమ్, గ్రామాలల్లో ఉన్న గొర్రెల,మేకలకు వెటర్నరీ కేంద్రలలో వెంటనే మందులను పంపిణి చేయాలనీ వినతి పత్రం అందజేశారు. ఇందుకు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ,మండల కాంగ్రెస్ నాయకులు,యాదవులు తదితరులు పాల్గొన్నారు.


## మనుబోతుల గడ్డ ఎం పి పి ఎస్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**తరంగాలు, మార్చి:17, నర్సంపేట, నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం లోని మనబోతుల గడ్డ గ్రామంలో గల ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మరియు తరగతుల్లో స్వయంగా బోధించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో గ్రామంలోని అందరూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరేందుకు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఉపాధ్యాయులు బోధనలో అంకితమై బోధన చేయాలని చెప్పారు. గ్రామంలోని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. అనంతరం సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ ను పాఠశాల ఉపాధ్యాయ, విద్యార్థి బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాకాని అశోక్, ఉప సర్పంచ్ గొడుగు రమ, ఉపాధ్యాయులు వాంకుడోత్ వాగ్య, భూక్య వీరన్న, ఓల్లాల అశోక్, బిల్ల వెంకటేశ్వర్లు, అంగన్వాడి టీచర్ తేజావత్ కవిత, ఆయా జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆఫ్- సైట్ మాక్ డ్రిల్ అవగాహన సదస్సులో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ - పెండెం శ్రీలక్ష్మి రామానంద్



**తరంగాలు, మార్చి:17, నర్సంపేట, నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట పట్టణం లో మెగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ టీం మేనేజర్ అవినాష్, రాజేందర్ ఆధ్వర్యంలో ఆఫ్ సైట్ మాక్ డ్రిల్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ హాజరై మాట్లాడుతూ ఆఫ్- సైట్ మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమానికి ఆహ్వానించినందుకు మెగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్మెంట్ మరియు ఫైర్ సేఫ్టీ ఇంజనీరింగ్ అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పరిశ్రమల్లో, కర్మాగారం లోపల లేదా గృహ నివాసంలో గ్యాస్ లీకేజీ లాంటి ప్రమాదం, భారీ అగ్నిమాపక ప్రమాదం జరిగినప్పుడు ప్రజలు సమస్యను ఎదుర్కొని ఎలా సురక్షితంగా బయటపడాలో ఒక అవగాహన అనేది వస్తుందని ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించేందుకు ఇలాంటి మాక్ డ్రిల్స్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. అదేవిధంగా పోలీస్, ఫైర్ సర్వీస్, వైద్య బృందాలు, రెవిన్యూ శాఖల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, టౌన్ ఎస్ ఐ గూడ అరుణ్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, మాదాసి రవి, పొన్నాల మనీషా ప్రకాష్, ములకల వినోద సాంబయ్య, కొంపల్లి వీణ విజేందర్ రెడ్డి, వేల్పుల శ్రీలత, ఇస్లావత్ రమ గోపి నాయక్, ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన ఇమ్మానియేల్ రాజు





**స్టేషన్ఘన్పూర్ మార్చ్ 17,(తరంగాలు):** మండలంలోని ఎస్సీ కాలనీ వాస్తవ్యులు మాతంగి నరసయ్య , రడపాక కొమరయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర కుమారుడు యువ నాయకులు సింగపురం ఇమ్మానుయేల్ రాజ్ వారితోపాటు జనగాం జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ సింగపురం నాగయ్య,మాజీ ఉపసర్పంచ్ సింగపురం వెంకటయ్య సీనియర్ నాయకులు తాటికొండ సంపత్,గుర్రం సమ్మయ్య,మాతంగి అశోక్,కండక్టర్ లింగయ్య, మరియా,సునీత, పరామర్శించారు.

## చిన్నారులకు సామూహిక అన్నప్రాసన,అక్షరాభ్యాసం





• ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహణ

• నాలుగేళ్లలోపు పిల్లలను తప్పనిసరిగా ఫ్రీ - ప్రైమరీ అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలి

• సర్పంచ్ దాసరి రమేష్

**తరంగాలు, మార్చి:17,** నర్సంపేట, నియోజకవర్గ ప్రతినిధి :నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో ని 6 వ అంగన్వాడి కేంద్రంలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉమ్మడిగా నిర్వహించిన అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దాసరి రమేష్, ఇంచార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్, సి డి పి ఓ, సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు నిర్వహించడం జరిగింది. సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు ఫ్రీ- ప్రైమరీ స్కూల్ గా మారాయని, చిన్నపిల్లలకు, చంటి పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని ఈ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు సైతం ప్రోటీన్లతో కూడిన ఆహారం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నాలుగేళ్లలోపు పిల్లలను తప్పనిసరిగా ఫ్రీ - ప్రైమరీ అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సట్ల సుప్రజ, 5 వార్డు సభ్యుడు గుండ్ల పెల్లి విజయ్ గౌడ్, అంగన్వాడి టీచర్లు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సామెల్ ఇంటి పై కోడిగుడ్లతో దాడి

•బిజెపి,ఆర్ఎస్ఎస్ నాయకుల వైఖరి ఖండించిన రడపాక డానియల్



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 17,(తరంగాలు):** హైదరాబాద్ బోడుప్పల్ లోని మందుల సామెల్ ఎమ్మెల్యే తుంగతుర్తి, ఇంటి పైన దాడులు చేశారు.మందుల సామేలు తప్పు ఏమీ లేదు బ్రాహ్మణిజం మాట్లాడుతున్న సంస్కృతంలో ఏమి అర్థం ఉన్నదో అది ప్రజలకు అర్థం కాదు ఏం కాదు అందులో బూతులు ఉన్నాయో అని సామెల్ మాట్లాడినాడు ఈ బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లకు ఏమీ పని లేదు కదా దీనిని ఒక పనిగా పెట్టుకుని బ్రాహ్మణిజం ఆడిస్తున్న కుట్రలో భాగంగా బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లు హిందువులను సామెల్ ఇట్లా అంటాడా అట్లా అంటాడా అని దాడులు చేస్తున్నారు. లొల్లి పెడుతున్నారు.అసలు బ్రాహ్మణులు హిందువులే కాదు బ్రాహ్మణిజం అన్ని కుట్రలు చేస్తున్నారు. మొత్తం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్నారు, బీసీ బహుజనులను తప్పుదారి పట్టిస్తున్నారు మోసం చేస్తున్నారు. దోపిడీ చేసుకుంటున్నారు, బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావడానికి అనవసరంగా గందరగోళం చేస్తున్నారు. చిన్నచిన్న దానిని అక్కడ తప్పు లేకున్నా కూడా దానిని పెద్దగా చేసి లొల్లి చేస్తున్నారు గందరగోళం సృష్టిస్తున్నారు, మందుల సామేలుకు మద్దతుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దళితులందరూ అండగా ఉన్నారు. అది మర్చిపోయి బ్రాహ్మణిజాన్ని మనువాదాన్ని మతోన్మాదాన్ని బిజెపిని ఆర్ఎస్ఎస్ ను వ్యతిరేకించండి ప్రశ్నించండి విమర్శించండి తుదముట్టించండిఅని పిలుపు నిచ్చారు.

## త్రాగునీటి సమస్యకు చొరవ చూపాలి

**కేసముద్రం మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మార్చి. 17,తరంగాలు:** త్రాగునీటి సమస్యకు చొరవ చూపాలని కార్యదర్శి రమ్య కి వినతి పత్రం అందజేశారు.వివరాల్లోకి వెళితే కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో కొత్తకాలనీలో త్రాగునీరు వీధిలైట్లు,దోమల నివారణకు చర్యలతో పాటు పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం గ్రామపంచాయతీ కార్యదర్శి కి వార్డు సభ్యులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దాసరి సంధ్య, దద్దు సందీప్, బేతు రమేష్, పోలేపాక రాజు, ఉన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి.17, తరంగాలు:** మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం ప్రోగ్రాంలో భాగంగా, వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా డ్రోన్ల వినియోగంపై శాస్త్రవేత్తల సలహాలు సూచనలు రైతులు వీక్షించారు.అనంతరం ప్రకృతి వ్యవసాయంపై కల్వల క్లస్టర్ రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిల్లా ప్రకృతి వ్యవసాయ రిసోర్స్ పర్సన్ సోల్లెటి జయపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ రైతులకు సేంద్రియ వ్యవసాయం, పచ్చిరొట్ట ఎరువులు, జీలుగ,జనుము వాడకం, జీవామృతం తయారీ , భూసార పరీక్షలపై పూర్తిస్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ రసాయన వ్యవసాయం వల్ల భూములు చౌడుభారీ పంట దిగుబడులు బాగా తగ్గిపోయి రైతులకు నష్టం వచ్చే అవకాశం ఉందని, భూ కాలుష్యం, నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం ఏర్పడి, మానవుల ఆరోగ్యం పై దుష్ప్రభావం పడుతుందని, కావున రైతు సోదరులు, ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు.అనంతరం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న, రైతులకు కిట్లు, క్యాలెండర్ సరఫరా చేసారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారులు, రాజేందర్, లావణ్య, రవి వర్మ, కృషి సఖీలు అశ్విని, అరుణ,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## పాడే మోసిన కౌన్సిలర్ సుజాత హరీష్ నాయక్



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మార్చి. 17,తరంగాలు:** మహబూబాబాద్ జిల్లా గూడూర్ మండలం మచ్చర్ల శివారు తర్యాతండాలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చునాయక్ మృతి చెందారు. ఈనేపథ్యంలో లచ్చునాయక్ పార్థివ దేహాన్ని మంగళ వారం కేసముద్రం మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ జాటోత్ సుజాత హరీష్ నాయక్లు సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో లచ్చునాయక్ పార్థివాదేహా పడేను చివరి మజిలీ వరకు కౌన్సిలర్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ మోసారు.

## రైతులకు వ్యవసాయంపై అవగాహన శిక్షణ



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 17,(తరంగాలు):** రైతు వేదిక జఫర్గడ్ నందు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణలో రైతులకు పురుగుమందులు, ఎరువులు వాడటం వల్ల కలిగే నష్టాలను వివరించి ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఆవు మూత్రము ఆవు పేడ దాని వలన కలిగే లాభాలను పర్యావరణ రక్షణ మొదలగు వాటి గురించి వివరించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో హిమ్మత్ నగర్ రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమానికి హిమ్మత్ నగర్ సర్పంచ్ మమత సోమయ్య ఏఈఓ హాజరు కావడం జరిగింది.

## హామీలు అమలు చెయ్యడంలో విఫలం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 17,(తరంగాలు ):** బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా ఆరు గ్యారంటీలు అమలు చెయ్యాలి అని జాఫర్ గడ్ మండల కేంద్రం లో గల ఎంఆర్ ఓ కి మండల కమిటి ఆధ్వర్యం లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజి రెడ్డి పాల్గొని. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 100 రోజులలో ఆరు గ్యారంటీ లు అమలు చేస్తాం అని చెప్పి అధికారం లోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి దాదాపు 1000 రోజులు కావొస్తున్న ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చెయ్యడం లేదు ప్రజలను వంచిస్తూ మభ్య పెడుతూ భ్రమలు కలిగిస్తూ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అదేవిధంగా సాగరం క్రాస్ వద్ద గల కస్తూరి బా, మోడల్ స్కూలు ముందు వేసిన రోడ్డు పైన రాళ్ళు మట్టి ఉండి ప్రమాదాలకు కారణం అయ్యేలా ఉంది కావున శుభ్రం చెయ్యాలి అని ఎం ఆర్ ఓ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ ఇనుగల యుగంధర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐలోని అంజిరెడ్డి,మాజీ మండల అధ్యక్షులు ఎదులపురం మదన్ మోహన్,ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లందుల సారయ్య సోషల్ మీడియా నియోజవర్గం కన్వీనర్ కో కన్వీనర్లు తౌటి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, గుర్రపు సాయి,మండల ఉపాధ్యక్షులు సింగరపు రమేష్,స్థానిక సంస్థల మండల కన్వీనర్ మారేపల్లి రవి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు అబ్బురబోయిన యాకస్వామి, మండల నాయకులు చందా,రమేష్, బీజేవైఎం జిల్లా నాయకులు చావనబోయిన విఘ్నేష్, గడ్డం అరవింద్ గౌడ్, బూత్ అధ్యక్షులు చవనబోయిన శ్రీనివాస్,కుంభం చంద్ర మౌళి,చెలుబోజు పరిపూర్ణ చారీ, సంగ గోపాల్,పాల్గొనడం జరిగింది.

# రైతులకు సకాలంలో రాయితీలు అందజేయాలి





- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 17,తరంగాలు :** ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు సకాలంలో రాయితీలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం ప్రభుత్వ రాయితీతో డ్రిప్పు విధానంలో హనుమకొండ జిల్లా దామెర మండలం పులకుర్తి లో ఆయిల్ పంప్ పంట, నడికూడ మండలం నర్సక్క పల్లి లో మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న మిర్చి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత రైతులకు ప్రభుత్వం నుండి రాయితీపై వచ్చిన డ్రిప్పు పరికరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా పంటలకు సంబంధించిన వివరాలను రైతులు, ఉద్యాన శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ మొక్కను జిల్లా కలెక్టర్ నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన పంటలకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్, మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న మిర్చి పంటల రైతులు రాయితీని సద్వినియోగం చేసుకొని మంచి లాభాలు వచ్చే విధంగా పంట ఉత్పత్తి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, పరకాల ఆర్డీఓ నారాయణ, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# శిశుగృహ పిల్లలకు సమర్ధవంతంగా సేవలందించాలి







- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హన్మకొండ ప్రతినిధి,మార్చి 17,తరంగాలు** :మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తున్న శిశుగృహ (ప్రత్యేక దత్తత విభాగం -- ఎస్ఎఎ ), జిల్లా బాలల సంరక్షణ సేవలు (డీసీపీ యు ) కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సందర్శించారు. ఈ సందర్భంగా శిశుగృహంలోని సదుపాయాలు, బాలల సంరక్షణ, పోషణ, ఆరోగ్య పరిస్థితులు, భద్రతా చర్యలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. అక్కడ ఉన్న చిన్నారులతో మమేకమై వారి ఆరోగ్యం, ఆహారం, సంరక్షణ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. శిశుగృహంలో పిల్లలకు శుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు, వారి శారీరక మానసిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రత్యేక దత్తత ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించబడేలా చూడాలని ఆదేశించారు. అలాగే జిల్లా బాలల సంరక్షణ సేవల ద్వారా అవసరమైన సహాయం ప్రతి బాలుడికి అందేలా కృషి చేయాలని, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు, కాగా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నిబంధనలకు అనుగుణంగా సిద్ధిపేట జిల్లా ఇందిరమ్మ కాలానికి చెందిన అర్హులైన దంపతులు జూపల్లి రాజు లక్ష్మీ దంపతులకు మూడు నెలల మగ శిశువును చట్టబద్ధమైన దత్తత కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం విశ్వజ, ఇంచార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, శిశు గృహ ఇంచార్జి మేనేజర్ మాధవి, సోషల్ వర్కర్ సంగి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా పాఠ్యాంశాల బోధన సాగాలి:జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి





**హనుమకొండ జిల్లా: మార్చి 17, 2026**

విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధన సాగాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఉపాధ్యాయులకు సూచించారు. హనుమకొండ జిల్లాలోని దామెర క్రాస్ రోడ్డులో ఉన్న ఆశ్రమ బాలుర హై స్కూల్ (ఆరేపల్లి)ను మంగళవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పరిసరాలు, స్టోర్ రూమ్, కిచెన్ షెడ్లను పరిశీలించి, నిర్వహణపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ పాఠ్యాంశం బోధన జరుగుతుండగా, కలెక్టర్ తరగతిలో పాల్గొని బోధనను పరిశీలించారు. ఆంగ్లంలో బోధించిన పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమైందా అని ప్రశ్నించి, వారి అవగాహనను పరీక్షించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షల సన్నద్ధతపై తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సమగ్రంగా సిద్ధమై, 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని తెలిపారు. పాఠశాలలో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమకళ, పరకాల ఆర్డీవో డా. నారాయణ, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి, ఎంఈఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



THARANGALU DAILY NEWS
బుధవారం, 18 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## కాజీపేటలో ప్రారంభం కానున్న రైల్వే తయారీ యూనిట్

- 85 శాతం పనులు పూర్తి చేసిన ఆర్ఎంయూ
- రూ.521 కోట్లతో నిర్మాణం చేపట్టిన ప్రాజెక్టు
- ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి ఊతం



కాజీపేట, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి): హన్మకొండ జిల్లా కాజీపేటలో నిర్మిస్తున్న రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ త్వరలో ప్రారంభానికి సిద్ధమవుతోంది. భారతీయ రైల్వే సామర్థ్యాన్ని పెంచడంతో పాటు ఈ ప్రాంత పారిశ్రామిక అభివృద్ధికి కూడా ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. ఇప్పటికే ఈ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు 85 శాతం పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మొత్తం రూ.521.36 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. కాజీపేటలో ఏర్పాటు చేస్తున్న ఈ రైల్వే తయారీ కేంద్రం ద్వారా రైల్వే కోచ్‌లు, భాగాల తయారీ మరియు నిర్వహణ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని అధికారులు పేర్కొన్నారు. ఈ యూనిట్ ప్రారంభమైతే రైల్వే రంగంలో సాంకేతిక సామర్థ్యాలు పెరగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా విస్తరించే అవకాశముంది.ప్రస్తుతం యూనిట్‌లో ప్రధాన షాప్, టెస్ట్ షాప్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అలాగే పెయింట్ షాప్, పరిపాలన భవనాల నిర్మాణం కూడా జరుగుతోంది. అంతర్గత రైల్వే ట్రాక్‌లు, ఇతర అవసరమైన సౌకర్యాల ఏర్పాట్లు కూడా వేగంగా పూర్తి దశకు చేరుకున్నాయని అధికారులు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కాజీపేట ప్రాంతం రైల్వే పరిశ్రమకు ముఖ్య కేంద్రంగా మారే అవకాశం ఉందని భావిస్తున్నారు. రైల్వే తయారీ రంగంలో కొత్త అవకాశాలను సృష్టించడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి కూడా ఈ యూనిట్ దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.



# వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి





- వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

మహబూబాబాద్‌జిల్లా,ప్రతినిధి, మార్చి.17, తరంగాలు :వైద్య సిబ్బంది సమయపాలన పాటించడం తో పాటు వైద్యం కోసం వచ్చే ప్రతి ఒక్కరికి నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ప్రధాన జనరల్ హాస్పిటల్ లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హాస్పిటల్ లోని ఓపి వార్డు, ఏఎంసీ, ఐసీయూ, పిడియాట్రీషియన్, ఎస్ఎన్సియు, జనరల్ మెడికల్ వార్డు, ఆలనా సెంటర్, ప్రతి వార్డులు తిరుగుతూ వైద్యం కోసం వచ్చిన పేషెంట్లు, వారి బంధువులతో స్వయంగా మాట్లాడారు, హాస్పిటల్ లో అందిస్తున్న సేవలు, ఆహారం తదితర అంశాలపై ఆరా తీశారు, హాస్పిటల్ లోని సిబ్బంది హాజరు పట్టిక, స్టోర్ స్టాక్ రిజిస్టర్, ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ రిజిస్టర్లు, డ్యూటీ ఆర్డర్స్, రిజిస్టర్, వైద్య పరీక్షలు నిర్వహించే ఇండెంట్ రిజిస్టర్, బయోమెట్రిక్ రిజిస్టర్, మెడిసిన్ స్టాక్ రిజిస్టర్ లను ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సుదీర్ఘ సమయం హాస్పిటల్, వార్డులు, పరిసరాలను స్వయంగా పరిశీలించారు.వివిధ ఆరోగ్య సమస్యల వైద్యం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి నిరుపేద సామాన్య ప్రజలు తదితరులు వైద్యం కోసం రావడం జరుగుతుందని, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అత్యాధునిక పరికరాలతో వైద్య విధాన సేవలు, టెస్టులు , ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశంతో నాణ్యమైన, వేగమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రత్యేకంగా చిన్న పిల్లలు, డయాలసి స్ పేషంట్స్, తదితర సుదీర్ఘమైన వైద్య సేవల కోసం వచ్చిన వారికి ఆస్పత్రిలో కల్పించిన సౌకర్యాల ద్వారా వైద్య చికిత్సలు అందించాలని, పేషంట్ల సహాయార్థం వచ్చే వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చిన్నపిల్లల కోసం ఆలనా సెంటర్, లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, టాయిలెట్స్, అన్ని వార్డులను ఎప్పటికప్పుడు సానిటేషన్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్ సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ సిద్ధం చేయాలని, హాస్పిటల్ ప్రాంతంలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.హాస్పిటల్ లో ఆక్సిజన్, కావలసిన మందులు నిత్యం అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వారికి కేటాయించిన సమయాలలో వైద్య సేవలు అందించడం కోసం సిద్ధంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. హాస్పిటల్ లో పేషెంట్లకు వారి సహాయకులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేసి సీసీ కెమెరాలను నిత్యం పరిశీలిస్తూ ఉండాలన్నారు, ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు వారి బంధువులతో వైద్య సిబ్బంది సేవ భావంతో ఉండాలని కలెక్టర్ సూచించారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో కూడా వైద్య సేవల నిమిత్తం ప్రత్యేక క్యాంపులు నిర్వహించి పేదలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు,కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ లకావత్, డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, తదితరులు ఉన్నారు.

# గ్రీవెన్స్ లో ఫిర్యాదు కాట్రపల్లిలో మైనింగ్ తనిఖీలు





- హద్దులు దాటాయా? కాట్రపల్లి గ్రానైట్పై అధికారుల పరిశీలన
- యువకుడి ఫిర్యాదు ఫలితం గ్రానైట్ యూనిట్పై మైనింగ్ తనిఖీలు
- కాట్రపల్లి గ్రానైట్లో అక్రమాలా? రంగంలోకి మైనింగ్ అధికారులు
- .ఫిర్యాదు తో కదిలిన యంత్రాంగం... కాట్రపల్లిలో తనిఖీలు

కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మర్చి. 17,తరంగాలు:కేసముద్రం మండలం పరిధిలోని కాట్రపల్లి గ్రామంలో ఉన్న శ్రీ సాయి బాలాజీ గ్రానైట్ మహబూబాబాద్ జిల్లా మైనింగ్ శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.గ్రామానికి చెందిన యువకుడు, ఆర్టీఐ కార్యకర్త గంధం భరత్ జిల్లా కలెక్టర్‌కు ఆధారాలతో గ్రీవెన్స్ ద్వారా చేసిన ఫిర్యాదు మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం.మహబూబాబాద్ జిల్లా మైనింగ్ అసిస్టెంట్ జియాలజిస్ట్ (ఏ జీ), సర్వేయర్, రాయల్టీ ఇన్స్పెక్టర్‌ల బృందం కలిసి క్వారీ పరిధిలోని సర్వే బౌండరీ హద్దులను ప్రత్యక్షంగా పరిశీలించారు. లీజ్‌కు కేటాయించిన సర్వే నంబర్లలోనే తవ్వకాలు జరుగుతున్నాయా లేదా అన్న అంశాన్ని అధికారులు నిశితంగా పరిశీలించారు.ఫీల్డ్‌లో ఉన్న బౌండరీ రాళ్లు, గుర్తింపు చిహ్నాలు, మ్యాపింగ్ వివరాలను అధికారిక రికార్డులతో సరిపోల్చారు.ఫిర్యాదులో పేర్కొన్న అంశాల మేరకు హద్దుల అతిక్రమణ జరిగిందా లేదా అన్నదానిపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు, తవ్వకాల పరిధి, లోతు, నిల్వల వివరాలను కూడా పరిశీలించారు. అదేవిధంగా తవ్విన గ్రానైట్ పరిమాణం, రవాణా పత్రాలు, ట్రాన్సిట్ పాసులు, ప్రభుత్వానికి చెల్లించిన రాయల్టీ వివరాలను సమగ్రంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా క్వారీ నిర్వహణ నుంచి అవసరమైన పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకుని పరిశీలనకు తీసుకున్నారు. ప్రాథమికంగా కొన్ని అంశాలపై వివరణ కోరిన అధికారులు, పూర్తి నివేదికను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా కార్యకలాపాలు వెలుగులోకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామానికి చెందిన ఆర్టీఐ కార్యకర్త ఇటీవల గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేస్తూ, లీజ్ పరిమితులు దాటి తవ్వకాలు జరుగుతున్నాయని, రాయల్టీ లోపాలు ఉన్నాయని ఆరోపించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న అధికారులు వెంటనే పరిశీలనకు దిగినట్లు సమాచారం.తనిఖీల సందర్భంగా స్థానిక గ్రామస్తులు కూడా అధికారులతో తమ సమస్యలను పంచుకున్నారు. మైనింగ్ కార్యకలాపాల వల్ల ధూళి కాలుష్యం, రహదారుల దెబ్బతినడం, వ్యవసాయ భూములపై ప్రభావం వంటి అంశాలను ప్రస్తావించారు.అధికారుల బృందం ఈ అంశాలను గమనించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.మొత్తం మీద ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఆర్టీఐ ఫిర్యాదు ఆధారంగా మైనింగ్ శాఖ స్పందించి తనిఖీలు నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పూర్తి నివేదిక వెలువడిన తరువాత తదుపరి చర్యలు తీసుకుంటారని స్పష్టత రానున్నది.

## విద్యార్థులు పరిశోధనలకు ముందుకు రావాలి

- శాస్త్రీయ పరిశోధనలు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలి
- నర్సంపేటలో పంటల అభివృద్ధిపై జాతీయ సదస్సు
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద,



నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి,17 మార్చి, తరంగాలు :విద్యార్థులు పరిశోధనలకు ముందుకు రావాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.99 రోజుల ప్రజా పాలన--పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనమస్) వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, రూసా (పీఎం ఉష) సహకారంతో "రీసెంట్ అడ్వాన్స్ ఇన్ ప్లాంట్ సైన్స్ -- ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ ఇన్ క్రాప్ ఇంప్రూవ్‌మెంట్" అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సదస్సును జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, ఐఏఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని, పంటలలో వైవిధ్యం తీసుకురావడానికి విద్యార్థులు పరిశోధనలకు ముందుకు రావాలని సూచించారు. ఉపకులపతి ప్రొ. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వృక్షశాస్త్ర పరిశోధనలు వ్యవసాయ అభివృద్ధికి కీలకమని తెలిపారు.సదస్సులో ప్రముఖులు ప్రొ. వర ప్రసాద్, ప్రొ. ఎన్. రామస్వామి, ప్రొ. ఎం.డి. ముస్తఫా, ప్రొ. బత్తిని చంద్రమౌళి, ప్రొ. జి. పోషయ్య తదితరులు పాల్గొని పంటల అభివృద్ధి, బయోటెక్నాలజీ, పరిశోధన అవసరాలపై ప్రసంగించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. మల్లం నవీన్ మాట్లాడుతూ పరిశోధనలకు కళాశాలలో ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.సదస్సు కన్వీనర్ డా. ఎం. రాంబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పించడంలో కీలకంగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## పేదల పాలిట వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి

- బాధిత కుటుంబానికి రూ.2 లక్షల 50వేల ఎల్.ఓ.సి కాపీని అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హైదరాబాద్, మార్చి 17,తరంగాలు :పేదల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారిందని వర్ధన్న పేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసం నందు హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ఐనవోలు మండల రెడ్డిపాలెం జనగాం బుచ్చయ్య అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం.ఆర్.ఎఫ్) నుంచి మంజూరైన 2లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్.ఓ.సి కాపీని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఎల్.ఓ.సి ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్సలకు వెళ్లి అప్పుల పాలుకాకుండా, ప్రభుత్వ నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో తాను అందించే ఎల్.ఓ.సి ల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు.ఈ సందర్భంగా బాధితురాలు జనగాం బుచ్చయ్య కుటుంబ సభ్యులు, ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ తమ కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యకాంతం, బిర్రు రాజు, సింగారపు తరుణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పంటల ఎంపికపై రైతులకు అవగాహన అవసరం

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సహజ వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం



**నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి, మార్చి 17,తరంగాలు** : మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికపై రైతులకు అవగాహన, శిక్షణ చాలా అవసరమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నర్సంపేట మండలం రాజుపేట గ్రామంలోని రైతు వేదికలో సహజ వ్యవసాయం (నేచురల్ ఫార్మింగ్)పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై రైతులనుద్దేశించి మాట్లాడుతూ సహజ వ్యవసాయం ద్వారా పంటల ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా తగ్గడంతో పాటు భూమి సారాన్ని సంరక్షించుకోవచ్చని తెలిపారు.ఎక్కువగా పురుగు మందులు ఎరువులు వాడడం వల్ల ఆరోగ్య సమస్యలకు వస్తున్నాయని, వాటి నివారణకు పురుగు మందులు లేని నాణ్యమైన ఆహారం అవసరమని తెలియజేశారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించి, సహజ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పెంచవచ్చని రైతులకు సూచించారు. అనంతరం రైతులకు సహజ వ్యవసాయం కోసం అవసరమైన నేచురల్ ఫార్మింగ్ కిట్లను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడి అగ్రికల్చర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రావు, నర్సంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు దామోదర్ రెడ్డి , వ్యవసాయ అధికారి కృష్ణ, నర్సంపేట తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గుండాల మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు





- రెండు రోజుల్లో మార్పు లేకపోతే గుర్తింపు రద్దు
- ఏకలవ్య ఏజెన్సీ పాఠశాల కి కలెక్టర్ హెచ్చరిక

**ఇల్లందు ప్రతినిధి మార్చి 17, ( తరంగాలు):** గుండాల మండలంలో ప్రభుత్వ సేవల నాణ్యతను సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా విద్య, వైద్యం, పశుసంవర్ధక, పరిపాలన రంగాలకు సంబంధించిన పలు సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసి సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సమయానికి నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

గుండాల మండలం ముతాపురం గ్రామంలోని ఏకలవ్య పాఠశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు, ఆర్ఓ వాటర్ ప్లాంట్, మరుగుదొడ్లు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, కంప్యూటర్ ల్యాబ్ తదితర సదుపాయాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, పాలు సరఫరా, పరీక్షల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.పరిశీలనలో పాఠశాలలో పరిశుభ్రత లోపాలు, కిచెన్ షెడ్‌లో అస్వచ్ఛత, వంట ప్రాంగణంలో నిర్లక్ష్య నిర్వహణ, సిబ్బంది కొరత, కంప్యూటర్ ల్యాబ్‌లో దుమ్ము పేరుకపోవడం, మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడం వంటి అంశాలను గమనించి కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించిన కలెక్టర్, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, " రెండు రోజుల్లో పాఠశాలలో ఉన్న అన్ని లోపాలను పూర్తిగా సరిచేయాలి. లేనిపక్షంలో ఏజెన్సీ గుర్తింపును రద్దు చేసి బ్లాక్‌లిస్ట్‌లో చేర్చే చర్యలు తీసుకుంటాం అని "కఠినంగా హెచ్చరించారు. ఉదయం వండిన ఆహారాన్ని సాయంత్రం వరకు నిల్వ ఉంచకుండా, ప్రతి భోజనం తాజాగానే వండించి నాణ్యతతో అందించాలని స్పష్టం చేశారు.

అనంతరం గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న 108 అంబులెన్స్ సిబ్బందితో మాట్లాడి వారు అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రధానంగా వచ్చే కేసులు, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలిస్తున్న ఆసుపత్రులపై ఆరా తీశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మందుల గది, ఇంజెక్షన్ రూమ్, స్టోర్ రూమ్, రక్త పరీక్షల గది తదితర విభాగాలను పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను సమగ్రంగా తనిఖీ చేశారు. డెంగ్యూ పరీక్ష కిట్ల లభ్యతపై విచారించి, అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.

మందుల పంపిణీ గదిలో సిబ్బంది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, కారణాలను ప్రశ్నించారు. మందుల నిల్వ గదిని పరిశీలించి గడువు తేదీలను తనిఖీ చేశారు. మందుల నిల్వ గదిలో ఎయిర్ కండిషనింగ్ సదుపాయం కల్పించడం తో పాటు ఫార్మసిస్ట్‌ను నియమించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజలకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలి. అత్యవసర సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని వడదెబ్బకు అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలి" అని తెలిపారు.గుండాల లో నూతనంగా నిర్మిస్తున్న తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.

అనంతరంకస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలపై వివరాలు తెలుసుకుని, హిందీ పరీక్షకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పర్యటనలో భాగంగా ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. మందుల నిల్వలు, రికార్డులు, సిబ్బంది హాజరు, పశువులకు అందిస్తున్న వైద్య సేవల నాణ్యతపై సమీక్షించారు. గిరిజన ప్రాంతాల్లో ప్రజలు పశువులపై ఆధారపడి జీవిస్తున్నందున, పశువులకు సమయానికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ ఖాసీమ్, మండల ప్రత్యేక అధికారి ఇంతియాజ్ ఖాన్, ఎంపీడీవో బాలరాజు, ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ నితిన్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ సుధీర్, కస్తూరిబా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రావణ సంధ్య, బోధన సిబ్బంది, వైద్య సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం



**ఐనవోలు, మార్చి 14,తరంగాలు** : ఐనవోలు మండలం వనమాల కనపర్తి 7వ వార్డుకు చెందిన సింగారపు వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.మంగళవారం

గ్రామ సర్పంచ్ రిపీక ఎల్లస్వామి, ఉపసర్పంచ్ నోముల కుమార్ తో కలిసి 7వ వార్డు మెంబర్ నెల్లుట్ల యాదమ్మ మృతురాలి భౌతిక దేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం 7వ వార్డు సభ్యురాలు నెల్లుట్ల యాదమ్మ బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో

4వ వార్డ్ మెంబర్ రిపీక వినయ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నెల్లుట్ల ప్రవీణ్ కుమార్, యూత్ ఉపాధ్యక్షులు పోలేపాక వినయ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రిపీక కొమ్మలు, సింగారపు రాజు, మడ్డి రమేష్, తంపుల నాగేష్, ఇలాసరపు వేణు, 6వ వార్డ్ కాంటెస్ట్ అభ్యర్థి కర్ర రమేష్, రిపీక మహేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధుల ద్వారానే నేరాల నియంత్రణ అరికట్టవచ్చు





**మీ గ్రామం మీ చేతుల్లో సమాజ శ్రేయస్సు కొరకు కలసి పనిచేదాం.ఎస్పీ డా. శబరీష్.**

**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి. 17, తరంగాలు** మహబూబాబాద్ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, రోడ్డు ప్రమాదాల నివారణ, మత్తు పదార్థాల నిర్మూలన, సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు మహబూబాబాద్ టౌన్‌లోని పి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.జిల్లాలోని గ్రామ సర్పంచులు, వార్డ్ సభ్యులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి, ప్రమాదాల ప్రధాన కారణాలు, నిర్లక్ష్యం వల్ల కలిగే ప్రాణ నష్టం గురించి వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. "ఆరైవ్ అలైవ్ " కార్యక్రమం ద్వారా సురక్షిత ప్రయాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించేందుకు, గతంలో సీసీ కెమెరాల సహాయంతో ఛేదించిన కేసుల ఫుటేజీలను ప్రదర్శించారు. గ్రామాల్లో,పట్టణాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి గ్రామంలో విస్తృతంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.డ్రగ్స్ గంజాయి వాడకం యువత భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో వివరిస్తూ, మత్తు పదార్థాలపై ప్రత్యేక వీడియోలను ప్రదర్శించారు. గ్రామ స్థాయిలోనే డ్రగ్స్ నిర్మూలనకు ప్రజాప్రతినిధులు ముందుండాలని, యువతను సరైన మార్గంలో నడిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.మహిళలు,చిన్నారుల భద్రత, సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరితోనూ పంచుకోకూడదని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 మరియు సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించాలని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, భద్రత కోసం రూపొందించిన చెక్ లిస్ట్ పోస్టర్‌ను కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులందరి చేత ఆవిష్కరించారు.గ్రామాల్లో అమలు చేయాల్సిన ముఖ్య భద్రతా చర్యలు, యువత మార్గదర్శక అంశాలు ఇందులో పొందుపరచబడ్డాయని అన్నారు.గ్రామ అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణలో ఆదర్శంగా నిలిచిన ఆదర్శ గ్రామ సర్పంచ్‌లకు జిల్లా ఎస్పీ డా. శబరీష్ సన్మానం నిర్వహించి ప్రశంసించారు.జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ :"సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తారు.యువతను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉంచడం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయించడం ద్వారా నేరాలను అరికట్టవచ్చు. గ్రామాభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం మీరు ముందుండి పనిచేయాలి. పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రత కోసం కట్టుబడి ఉంది. ప్రజల సహకారం ఉంటేనే సమాజంలో శాంతి, భద్రతలు మెరుగుపడతాయి." అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ లు గంద్రతి మోహన్, తిరుపతి రావు, కృష్ణ కిషోర్, సీఐలు, ఎస్.ఐలు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
బుధవారం, 18 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం





**• గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఫ్యూచర్ సిటీ కోసం భూములు కోల్పోతున్న రైతన్నలకు చావైనా.. బతుకైనా...తోడుగా ఉంటా కర్తాల్ మాజీ జెడ్పిటిసి,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్**

**కల్వకుర్తి. మార్చి 17. తరంగాలు ప్రతినిధి.** గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఫ్యూచర్ సిటీ కోసం ఎస్సీ,ఎస్టి.బిసిలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని కర్తాల్ మాజీ జెడ్పిటిసి,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఫ్యూచర్ సిటీ కోసం గత ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు 30 వేల ఎకరాలు కొనుగోలు చేయడం పై భూములు కోల్పోతున్న రైతన్నలు రిలే నిరాహార దీక్షకు దిగారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పృథ్వి రాష్ట్ర పోరాట సమితి అధ్యక్షులు రాంపాల్ కి కిషన్ నాయక్ కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పాల్గొని భూములు కోల్పోయిన రైతన్నలకు మద్దతు తెలిపారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ అన్యాయం జరుగుతే అక్కడ పృథ్వి అన్నయ్య అక్కడికి వెళ్లడం జరుగుతుందని, అన్యాయాన్ని నిలదీయడం జరుగుతుందన్నారు.కర్తాల్ మండలంలో హైటెన్షన్ వైర్ల సమస్య ఉన్నప్పుడు కూడా వచ్చి నిలిపివేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత నాలుగు మండలాలు కర్తాల ,కందుకూరు, యాచారం, మాడుగుల రూపంలో ఉన్న37 వేల ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ ఉందని గత ప్రభుత్వం కేసీఆర్ వచ్చి ఫారెస్ట్ ల్యాండ్ లో ఔషధ నగరిని ఏర్పాటు చేసి పంట పొలాలు,అసైన్డ్ భూములు ఉన్నాయో ఫార్మా యూనివర్సిటీ ఫార్మా టౌన్ సిటీ ఏర్పాటు చేసుకోవాలని 19000 వేల ఎకరాలు కొనుగోలు చేయాలని చెప్పి14000 వేల ఎకరాలు భూసేకరణ చేయడం జరిగిందని, ఆ రోజులలో భూసేకరణ చేసినప్పుడు ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భట్టి విక్రమార్క, ప్రతినిత్యం వహిస్తున్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావచ్చు ఇక్కడికి వచ్చి కెసిఆర్ తప్పుడు అడుగులు వేస్తున్నాడని ఫార్మసిటీ తెస్తున్నాడని ఇది పద్ధతి కాదని పొరపాటు అని ఆనాడు చెప్పడం జరిగిందని, రేవంత్ రెడ్డి బట్టి విక్రమార్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డి చెప్పడం జరిగిందని నాలుగు మండలాలు మహేశ్వరం, ఇబ్రహీంపట్నం,కల్వకుర్తి నియోజకవర్గం హామీ ఇవ్వడం జరిగిందని ఇక్కడ ఉన్న ఫార్మా భూములను, ఫార్మా కంపెనీలను రద్దు చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఆరోజు కెసిఆర్ 19 వేల ఎకరాలు కొనుగోలు చేయాలని నిర్ణయం చేస్తే ఈరోజు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫార్మా కంపెనీలను ఫార్మాసిటీ ని రద్దు చేస్తామని చెప్పి పొలాలు తిరిగి ఇచ్చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి ఏకంగా 30000 వేల ఎకరాలు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కోసం.ఫ్యూచర్ సిటీ కోసం కొనుగోలుచేయడానికి ఆలోచించడం ఎంతవరకు సమంజసమని13 కిలోమీటర్ల దూరంలో సాగర్ నేషనల్ హైవే ఉందని ఐదు కిలోమీటర్ల దూరంలో శ్రీశైలం హైవే ఉందని అతి పెద్ద రెండు హైవేలు ఉన్న తర్వాత గ్రీన్ ఫీల్డ్ రోడ్డు ఫ్యూచర్ సిటీ ఎందుకు చెయ్యాలి అనుకుంటున్నారో తెలియడం లేదని,ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ఈ రోడ్డు వేస్తున్నరా...తెలియడంలేదని లేదా ఇంకా ఏదైనా చేయాలి అనుకుంటున్నారా తెలియడంలేదని ఇక్కడ ఉన్న నాయకుల దృష్టికి తీసుకెళ్లడానికి ఇక్కడ అగ్ర వర్గ కులాల భూములు కొనుగోలు చేయలేదని ఎస్సీ, ఎస్టీ,బీసీల భూములు కొనుగోలు చేస్తున్నారని పోలీసులతో ఎస్సీ,ఎస్టీ, బీసీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.వాస్తవంగా చెప్పాలంటే ఆర్ఆర్ రోడ్ నుండి త్రిబుల్ ఆర్ లింకు రోడ్డు 330 ఫీట్ల రోడ్డు అంత అవసరం లేదని దళితులకు గిరిజనులకు బీసీ సోదరులకు చాలా అన్యాయం జరుగుతుందని న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఓట్లు లాక్కొని ఈరోజు అన్యాయం చేస్తున్నారని ఒక్కరు కూడా కంటిమీద కులుకు లేకుండా తండాలలో పోలీసులు వాళ్లు వచ్చి భయాందోళనకు గురి చేస్తున్నారని 50 మంది రైతన్నలు ఉంటే వందల మంది పోలీసు వారు వచ్చి భయపెడుతున్నారని భూములు కోల్పోతున్న రైతన్నలకు అండగా ఉండడం జరుగుతుందని వారి తరపున పోరాటం చేయడానికి చావైనా బతుకైనా తోడుగా ఉంటామని చెప్పడం జరిగింది.

## వికేంద్రీకృత ప్రజాస్వామ్య వ్యవస్థకు గ్రామసభ పునాది

**•నల్లబేల్లి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా**

**• సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్**




**వర్ధన్నపేట ప్రతినిధి, మార్చి 17,తరంగాలు :** వికేంద్రీకృత ప్రజాస్వామ్య వ్యవస్థకు గ్రామసభ పునాది వంటిదని జక్కి అనిత శ్రీకాంత్ అన్నారు.వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహించి మాట్లాడుతూ ప్రణాళికల అమలు అభివృద్ధి పనుల ఎంపిక వివిధ సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తిస్తూ పనుల అమలు గ్రామసభ ఎంతో కీలకమని అన్నారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి వాటిని సత్వర పరిష్కార మార్గాలు చూపి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. సర్పంచ్ గెలిచిన అనంతరం ఎన్నో ఏళ్లుగా సమస్యగా ఉన్న నల్లబెల్లి చెరువు కట్ట పై ఉన్న ముళ్లపొదలను తొలగించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది అని అన్నారు. వీధి ద్వీపాలు, పారిశుధ్య పనులు నీటి సరఫరా లో గ్రామంలో నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజలకు ప్రజాస్వామ్య అబద్ధమైన పాలనను అందించడం జరుగుతుందని తెలియజేశారు. రాబోయే రోజులలో గ్రామ అభివృద్ధి కోసం కీలక పనులను ప్రణాళికలను తీసుకొని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, గ్రామ కార్యదర్శి షేక్ హుస్సేన్, వార్డు మెంబర్లు, గ్రామస్థాయి అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాలకు విజయం






**• వెలుగుమట్ల బాధితులకు పట్టాల పంపిణీకి ప్రభుత్వం నిర్ణయం**

**• 411 మంది బాధితులకు పట్టాలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం**


**• 750 ఇండ్లు కూల్చివేసి కొందరికే పట్టాలివ్వడంపై బాధితుల అభ్యంతరం**

**• ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామన్న కవిత**

**ఖమ్మం, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి):** ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో పేదల ఇండ్ల కూల్చివేత వ్యవహారంలో ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చింది. అరాచక పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ జాగృతి మరియు ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ విశారధన్ మహారాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన సంయుక్త పోరాటాల ఫలితంగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఇండ్లు కోల్పోయిన వారిలో 411 మందికి పట్టాలు ఇస్తామని అధికారికంగా ప్రకటించింది. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తే తప్పకుండా విజయం సాధిస్తాయనే విషయం ఈ పరిణామంతో మరోసారి నిరూపితమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. అయితే, ప్రభుత్వ ప్రకటనపై బాధితుల నుంచి మిశ్రమ స్పందన లభిస్తోంది. వెలుగుమట్ల గ్రామంలో సుమారు 750 మంది పేదల ఇండ్లను ప్రభుత్వం కూలగొట్టిందని, కానీ ఇప్పుడు కేవలం 411 మందికి మాత్రమే పట్టాలు ఇస్తామని చెప్పడం సరికాదని బాధితులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన బాధితులకు ఎందుకు పట్టాలు ఇవ్వడం లేదని, తమకు అన్యాయం జరిగిందనే ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది. కేవలం సగం మందికి మాత్రమే న్యాయం చేసి మిగిలిన వారిని గాలికి వదిలేయడం ప్రభుత్వ వివక్షకు నిదర్శనమని విమర్శలు వస్తున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని, ఈ విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆందోళనకారులు స్పష్టం చేస్తున్నారు.పట్టాల పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత ఉండాలని, బాధితులందరికీ న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఒక ప్రత్యేక నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసినట్లు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఏర్పాటైన ఈ కమిటీలో ఆర్మీ మాజీ అధికారి, ప్రొఫెసర్లు, హైకోర్టు న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు మరియు సీనియర్ జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ మార్చి 18వ తేదీన (బుధవారం) ఖమ్మంలో పర్యటించి, క్షేత్రస్థాయిలో బాధితులతో మరియు సంబంధిత వర్గాలతో మాట్లాడి అసలు వాస్తవాలను వెలికితీయనుంది. విద్యావంతులు, అనుభవజ్ఞులతో కూడిన ఈ కమిటీ పర్యటన బాధితుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది.నిజ నిర్ధారణ కమిటీ పర్యటనకు ప్రభుత్వం మరియు స్థానిక అధికారులు సంపూర్ణంగా సహకరించాలని తెలంగాణ జాగృతి డిమాండ్ చేస్తోంది. బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ కమిటీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తుందని, ప్రతి అడుగును పర్యవేక్షిస్తుందని కవిత తెలిపారు. ఎంపిక చేసిన 411 మందిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారు, మిగిలిన వారిని ఎందుకు పక్కన పెట్టారు అనే అంశాలపై కమిటీ లోతుగా విచారణ జరపనుంది. అధికారులు పారదర్శకంగా వ్యవహరించకపోతే న్యాయ పోరాటానికైనా సిద్ధమని కమిటీ సభ్యులు హెచ్చరిస్తున్నారు. వెలుగుమట్ల బాధితుల సమస్యను ఒక తార్కిక ముగింపునకు తీసుకువెళ్లే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు.ఈ పోరాటం కేవలం పట్టాల కోసం మాత్రమే కాదని, పేదల ఆత్మగౌరవం మరియు నివాస హక్కుల పరిరక్షణ కోసమని ధర్మ సమాజ్ పార్టీ మరియు తెలంగాణ జాగృతి నేతలు పేర్కొన్నారు. బుధవారం ఖమ్మంలో జరిగే నిజ నిర్ధారణ కమిటీ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. బాధితులందరినీ కలిసి వారి గోడును వినడంతో పాటు, అధికారులతో కూడా కమిటీ భేటీ కానుంది. ప్రభుత్వం ప్రకటించిన పట్టాల పంపిణీ హామీని తుచ తప్పకుండా అమలు చేయాలని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఇళ్ల పట్టాలు అందేలా చూడటమే తమ అంతిమ లక్ష్యమని నేతలు పునరుద్ఘాటించారు.

## సికెఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

**•99 వ ప్రజా పాలనలో భాగంగా ఐశ్వర్య క్లినిక్ వారిచే కృతిమ మేధస్సు పరిజ్ఞానం తో రోబోటిక్ టెక్నాలజీ ద్వారా ఉచిత దంత వైద్య పరీక్షలు**




**వరంగల్ ప్రతినిధి, మార్చి 17,తరంగాలు :** సి. కె. యం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వరంగల్ లో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం మరియు కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, హైదరాబాద్ వారి ఆదేశాలను అనుసరించి 99 వ ప్రజా పాలనలో భాగంగా ఐశ్వర్య క్లినిక్ వారిచే ఉచిత దంత పరీక్షల శిబిరం విద్యార్థులకు మరియు సిబ్బంది కి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా .ఏ. ధర్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వారి ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలన్నారు. పెద్దలు చెప్పిన విధంగా ఆరోగ్యమే మహా భాగ్యము అనే నానుడి గురించి వివరించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐశ్వర్య దంత వైద్యశాల నిర్వాహకులు డా . రఘు జంగం మాట్లాడుతూ ఆధునిక కృతిమ మేధస్సు పరిజ్ఞానం తో రోబోటిక్ టెక్నాలజీ ద్వారా దంత పరీక్షలు చేసి దంత సమస్యలు వాటి నివారణ కు సంబందించిన సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా .కె. ల్. వి. వరప్రసాద్ రావు , అకడమిక్ కోఆర్డినేటర్ డా . విజయపాల్ రెడ్డి, గ్రంధపాలకులు అనిల్ కుమార్ , కాప్ట్ . డా . సతీష్ కుమార్, డా . అయేషా, ఎస్. వెంకటేశ్వర్లు,డా .ఏ. హరిబాబు, డా . ఎన్ .స్రవంతి, చంద్రమోహన్, నాగరాజు, రాజేష్, అంజయ్య , వెంకన్న, రాజు, కళాశాల సూపరెండెంట్ జి.శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, పాషా,సరితా, సురేష్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
బుధవారం, 18 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## విద్యార్థులకు సానిటరీ పాడ్స్ పంపిణి




**వరంగల్ ప్రతినిధి, మార్చి 17,తరంగాలు** : రోటరీక్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ డిస్టిక్ 3150 గణేష్ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్బిఐ బాంక్ సౌజన్యముతో మరియు రోటరీ క్లబ్ సహకారంతో ప్రభుత్వ పాఠశాల బాలికలకు 7,8,9,10వ తరగతి బాలికలకు పునర్ వినియోగ సానిటరీ పాడ్స్ 60 వేల ప్యాడ్స్ 7 సెక్టార్లుగా విభజించి దాదాపుగా మూడున్నర కోట్లతో నిర్వహించడం అభినందినీయమని స్తంభంపల్లి ప్రభుత్వ పాఠశాలలో 66 మందికి మామునూరు ఫోర్త్ బెటాలియన్ నందు జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ 36, పెరిక వాడలో రైల్వే హైస్కూల్లో 38, బాంబే రైస్ మిల్ ప్రభుత్వ పాఠశాల కరీమాబాదులో 28 మందికి అందజేశారు.రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ 3150 అధ్యక్షులు మదురి గణేష్ మాట్లాడుతూ బాలికలు రుతుక్రమంలో భయపడొద్దు అన్నారు. జీవన విధానంలో భాగమని పరిశుభ్రత పాటిస్తూ భవిష్యత్తులో ఆరోగ్యం సమాజాన్ని నిర్మించాలని అది బాలికల ద్వారానే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పొన్న హరినాథ్, బేతి అశోక్ బాబు, బేతి శంకరయ్య, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మామునూరు మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యారెట్ ఆరోగ్యానికి వరం

- పచ్చిగా తింటే పోషకాల సంపద
- కంటి చూపు, జీర్ణక్రియకు మేలు
- రోగనిరోధక శక్తిని పెంచే కూరగాయ



**డెస్క్, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి):** క్యారెట్‌ను పచ్చిగా తినడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. కూరగాయలలో తీయగా ఉండే క్యారెట్ రుచితో పాటు సమృద్ధిగా పోషకాలను అందిస్తుంది. పచ్చిగా తిన్నా, రసం రూపంలో తీసుకున్నా లేదా వండుకుని తిన్నా శరీరానికి మేలు చేస్తుంది. క్యారెట్లలో విటమిన్ ఎ, విటమిన్ కె, విటమిన్ బి ఆరు, పొటాషియం, ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు శరీరాన్ని అనేక వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయని నిపుణులు సూచిస్తున్నారు. క్యారెట్‌లో విటమిన్ ఎ, బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ఇవి కంటి చూపును మెరుగుపరచడంలో, కంటి కణాలు దెబ్బతినకుండా కాపాడడంలో సహాయపడతాయి. డైట్ పాటించే వారికి కూడా క్యారెట్ మంచి ఆహారంగా పరిగణించబడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచి కడుపు సమస్యలను తగ్గించడంలో దోహదపడుతుంది. అయితే మధుమేహం ఉన్నవారు క్యారెట్‌ను పరిమిత మోతాదులో తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మహిళలు క్యారెట్ రసం తాగడం వల్ల శరీరానికి అవసరమైన అనేక పోషకాలు లభిస్తాయి. ఇందులో ఉండే విటమిన్ కె రక్తం గడ్డకట్టడంలో సహాయపడితే, విటమిన్ సి గాయాలు త్వరగా మానేందుకు ఉపయోగపడుతుంది. అలాగే క్యారెట్‌లోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచి మేనిఛాయను పెంచడంలో కూడా సహాయపడతాయి. పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు కూడా క్యారెట్ ఎంతో ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే విటమిన్లు, ఖనిజాలు మెదడు అభివృద్ధికి తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు.క్యారెట్‌లో పొటాషియం, ఐరన్, సోడియం, మాంగనీస్, అయోడిన్ వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో, రక్తహీనతను తగ్గించడంలో సహాయపడతాయి. పచ్చి క్యారెట్‌ను రోజూ తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గించుకోవచ్చు. ఎముకలు, దంతాలు బలంగా ఉండేందుకు కూడా క్యారెట్ సహాయపడుతుంది. వండుకుని తినలేని వారు పచ్చిగా లేదా రసం రూపంలో తీసుకుంటే అందులోని పోషకాలను సులభంగా పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## రక్తపోటు, హార్ట్ రేట్‌లలో మెరుగుదల

ఈ పరిశోధనలో 36 నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న 39 మంది పెద్దలను పాల్గొనేలా చేశారు. వీరికి డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం కూడా ఉంది. వీరిని రెండు గ్రూపులుగా విభజించి ఈ పరిశోధనలు చేశారు. ఒక గ్రూపు వారిని రాత్రి 13-16 గంటలు ఉపవాసం ఉండేలా, మరో గ్రూపు వారిని 11-13 గంటలు ఉపవాసం ఉండేలా చూశారు. రెండు గ్రూపుల వారూ నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపి, లైట్లు తగ్గించమని సూచించారు. ఈ పరిశోధనల ప్రకారం వారిలో రాత్రి సమయంలో రక్తపోటు 3.5% వరకు తగ్గింది. అలాగే రాత్రి సమయంలో హార్ట్ రేట్ 5% వరకు తగ్గింది. తద్వారా ఇది గుండెపై ఒత్తిడిని కూడా తగ్గించింది. వీటితో పాటు పరిశోధనల్లో పాల్గొన్న వారిలో రక్తంలో చక్కెర నియంత్రణ మెరుగుపడింది. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరిగింది. రాత్రి సమయంలో కార్టిసాల్ హార్మోన్ తగ్గి మెటబాలిజం సమతుల్యం అయ్యింది.

### రాత్రిపూట తేలికైన ఆహారం తినాలి

పరిశోధకుల ప్రకారం, నిద్రకు అనుగుణంగా ఉపవాస సమయాన్ని పెంచడం అనేది గుండె, మెటబాలిక్ ఆరోగ్యాన్ని మెరుగుపరచే సులభమైన జీవనశైలి మార్పుగా ఉపయోగపడుతుంది. ఇక ఈ అధ్యయనంలో 39 మంది మాత్రమే పాల్గొన్నారు. ఇది 7.5 వారాల పాటు మాత్రమే కొనసాగింది. పాల్గొన్నవారిలో ఎక్కువమంది మహిళలే ఉన్నారు. అందువల్ల మరింత పెద్ద స్థాయి పరిశోధనలు అవసరం.

# నిద్రకు మూడు గంటల ముందు భోజనం ఆపితే ఆరోగ్యానికి మేలు





- రక్తపోటు, రక్తంలో చక్కెర నియంత్రణకు సులభ మార్గం
- తినే సమయాన్ని మార్చితే మెటబాలిక్ ఆరోగ్యం మెరుగుదల
- పరిశోధనల్లో వెల్లడైన ఆసక్తికర ఫలితాలు

**డెస్క్, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి):** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా రక్తపోటు, రక్తంలో అధిక చక్కెర స్థాయిలు చాలా సాధారణ ఆరోగ్య సమస్యలుగా మారాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం 2024 నాటికి ప్రపంచంలో 30 నుంచి 79 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న దాదాపు 1.4 బిలియన్ మంది హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్నారు. అలాగే 2022లో సుమారు 830 మిలియన్ మంది మధుమేహంతో జీవిస్తున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు సమస్యలను నియంత్రించడానికి జీవనశైలిలో మార్పులు చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం నిద్రకు కనీసం మూడు గంటల ముందు భోజనం చేయడం ఆపితే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడే అవకాశం ఉందని వెల్లడైంది. ఈ పరిశోధనను అమెరికాలోని నార్త్‌వెస్టర్న్ విశ్వవిద్యాలయం పరిశోధకులు నిర్వహించారు. ఈ అధ్యయన ఫలితాలు ఒక ప్రముఖ వైద్య శాస్త్ర జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. పరిశోధనలో పాల్గొన్నవారికి కేలరీలు తగ్గించకుండా కేవలం తినే సమయాన్ని మాత్రమే మార్చే విధంగా సూచనలు ఇచ్చారు.

మన శరీరం సహజంగా సర్కేడియన్ రిథమ్ అనే జీవ గడియారాన్ని అనుసరిస్తుంది. ఇది నిద్ర, మెటబాలిజం, గుండె పనితీరు, హార్మోన్ విడుదల వంటి శరీర ప్రక్రియలను నియంత్రిస్తుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల ఈ వ్యవస్థకు అంతరాయం కలుగుతుంది. ఎందుకంటే ఆ సమయంలో శరీరం విశ్రాంతి తీసుకుని మరమ్మత్తు పనులు చేయాల్సి ఉంటుంది. కానీ తినడం వల్ల జీర్ణక్రియ కొనసాగుతుంది. దీంతో రక్తపోటు పెరగడం, రక్తంలో చక్కెర నియంత్రణ తగ్గడం వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. తినే సమయాన్ని మార్చడం ద్వారా గుండె ఆరోగ్యం, మెటబాలిక్ ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధకులు గుర్తించారు. ఈ పరిశోధనలో 36 నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న 39 మంది పెద్దలను పాల్గొనేవారిగా ఎంపిక చేశారు. వీరిని రెండు వర్గాలుగా విభజించి పరిశీలించారు. ఒక వర్గానికి 13 నుంచి 16 గంటల వరకు ఉపవాసం ఉండేలా, మరో వర్గానికి 11 నుంచి 13 గంటల వరకు ఉపవాసం ఉండేలా సూచించారు. రెండు వర్గాల వారూ నిద్రకు మూడు గంటల ముందు భోజనం ఆపాలని సూచించారు. ఈ విధానాన్ని పాటించిన వారిలో రాత్రి సమయంలో రక్తపోటు సుమారు 3.5 శాతం వరకు తగ్గినట్లు పరిశోధనలో వెల్లడైంది. అలాగే హృదయ స్పందన కూడా ఐదు శాతం వరకు తగ్గి గుండెపై ఒత్తిడి తగ్గినట్లు నిపుణులు తెలిపారు. అదేవిధంగా రక్తంలో చక్కెర నియంత్రణ మెరుగుపడి, ఇన్సులిన్ స్పందన కూడా పెరిగినట్లు పరిశోధన ఫలితాలు సూచిస్తున్నాయి.

# అక్షయ పాత్ర ఫౌండేషన్‌కు రాష్ట్రపతి అభినందనలు



- ఐదు బిలియన్ భోజనాల మైలురాయిని గుర్తుచేసిన కార్యక్రమం
- పిల్లల పోషకాహారం దేశ భవిష్యత్తుకు పెట్టుబడి
- సమాజం మొత్తం బాధ్యత వహించాలని రాష్ట్రపతి పిలుపు

**న్యూఢిల్లీ, మార్చి 17 (తరంగాలు ప్రతినిధి)**: అక్షయ పాత్ర ఫౌండేషన్ అందించిన ఐదు బిలియన్ భోజనాల మైలురాయిని పురస్కరించుకుని రాష్ట్రపతి భవన్ సాంస్కృతిక కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె అక్షయ పాత్ర ఫౌండేషన్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. పిల్లలకు పోషకాహారం అందించడం ద్వారా దేశ భవిష్యత్తు నిర్మాణానికి ఈ సంస్థ విశేషంగా దోహదపడుతోందని పేర్కొన్నారు. పిల్లలకు సురక్షితమైన, ప్రకాశవంతమైన భవిష్యత్తును అందించడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని రాష్ట్రపతి పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ బాధ్యతను పంచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. పిల్లలే దేశ భవిష్యత్తును నిర్మించే శిల్పులని, వారికి సరైన పోషకాహారం అందించడం అత్యంత ముఖ్యమని ఆమె అన్నారు.ప్రస్తుతం పిల్లలకు అందుతున్న పోషకాహారం భవిష్యత్తులో దేశానికి అమూల్యమైన మానవ వనరుగా మారుతుందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈ పెట్టుబడి దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కీలకంగా మారుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని కూడా ఆమె సూచించారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ దేశవ్యాప్తంగా పాఠశాల పిల్లలకు ఉచిత భోజనం అందిస్తూ కీలక సేవలను అందిస్తోంది. పాఠశాల విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం, చదువుపై ఆసక్తిని పెంచడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఐదు బిలియన్ భోజనాల మైలురాయిని చేరుకోవడం ఒక ముఖ్యమైన ఘట్టమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు.



## రాత్రి పూట తినే సమయాన్ని కాస్త మారిస్తే చాలు ఎంతో మేలు జరుగుతుంది వెల్లడించిన సైంటిస్టులు

రక్తపోటు, రక్తంలో అధిక చక్కెర స్థాయిలు ప్రస్తుతం చాలా సాధారణ సమస్యలుగా మారాయి. ప్రకారం, 2024 నాటికి ప్రపంచవ్యాప్తంగా 30-79 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న సుమారు 1.4 బిలియన్ మంది హైపర్‌టెన్షన్ తో బాధపడుతున్నారని వెల్లడైంది. అలాగే 2022లో దాదాపు 830 మిలియన్ మంది డయాబెటిస్ తో జీవిస్తున్నారని తేలింది. కాబట్టి ఈ రెండు సమస్యలను నియంత్రించడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ఇటీవల చేపట్టిన ఓ కొత్త అధ్యయనం ప్రకారం, నిద్రకు కనీసం మూడు గంటల ముందు తినడం ఆపితే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడే అవకాశం ఉంది. ఈ అధ్యయనం పరిశోధకులు నిర్వహించి, అనే జర్నల్‌లో ప్రచురించారు.జీవక్రియ ఆరోగ్యం

### కేవలం తినే సమయాన్ని మారిస్తే చాలు

శరీరం సర్కేడియన్ రిథమ్ అనే సహజ జీవ గడియారాన్ని అనుసరిస్తుంది. ఇది నిద్ర, మెటబాలిజం, గుండె పనితీరు, హార్మోన్ విడుదల వంటి ప్రక్రియలను నియంత్రిస్తుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల ఈ వ్యవస్థ దెబ్బతింటుంది. ఎందుకంటే ఆ సమయంలో శరీరం విశ్రాంతి తీసుకుని మరమ్మత్తు పనులు చేయాలి. కానీ తినడం వల్ల జీర్ణక్రియ కొనసాగుతుంది. దీంతో రక్తపోటు పెరగడం, రక్తంలో చక్కెర నియంత్రణ తగ్గడం జరుగుతుంది. ఈ అధ్యయనంలో పాల్గొన్నవారిని నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపమని, లైట్లు తగ్గించాలని, రాత్రి 13 నుంచి 16 గంటల వరకు ఉపవాసం ఉండేలా సూచించారు. కేలరీలు తగ్గించకుండా